# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- ఇంటింటికీ తిరిగి పథకాలను వివరించిన నాయకులు, కార్యకర్తలు
- కారుగుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి



ఇల్లంతకుంట: అనంతగిరిలో కారుగుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు

శంకరపట్నం, నవంబర్ 22: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడికల్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుద్దార్థి సంపత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి, ఓటర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ఓటర్లు తమ ఓటును కారు గుర్తుకు వేసి మరోసారి ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరస్వామి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**అనంతగిరిలో ..**

ఇల్లంతకుంట, నవంబర్ 22 : మండలంలోని అనంతగిరి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో ఆచరణ సాధ్యం కాని పథకాలను ప్రచారం చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొట్టెపర్తి పరశురాం, ఉప సర్పంచ్ బాలకిషన్, నాయకులు సత్తిరెడ్డి, ముత్యంరెడ్డి, బాలగౌడ్, రాజారాం, అంజయ్య గౌడ్‌తో పాటు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



శంకరపట్నం: తాడికల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నేదునూరులో దళితులతో సమావేశమైన నాయకులు

## దళితుల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 22 : దళితుల సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను దళితులంతా ఏకమై గెలిపించుకోవాలని మండల దళిత ప్రజాప్రతినిధులు కోరారు. బుధవారం వచ్చునూరు, నేదునూరు గ్రామాల్లో పర్యటించి దళితుల సంఘాల సభ్యులను కలిసి మాట్లాడారు. ఇటీవల జరిగిన సీఎం సభలో నియోజకవర్గానికి దళిత బంధు ఇస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారని, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలిస్తే నియోజకవర్గంలోని దళితులందరి బతుకులు మారుతాయని స్పష్టం చేశారు. దళితుల సంక్షేమం కోసం ఆలోచించని పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు. రసమయి బాలకిషన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని దళిత కుటుంబాల్లో వెలుగులు నింపుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బోయిని కొమురయ్య, దళిత సంఘం నాయకులు మాతంగి లక్ష్మణ్, వంతడుపుల సంపత్, పారునందు జలపతి, వచ్చునూరు, నేదునూరు గ్రామాల సర్పంచులు ఉప్పులేటి ఉమారాణి, వడ్లూరి శంకర్, ఎంపీటీసీ కనకం కొమురయ్య, పలు గ్రామాల దళిత సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మానకొండూర్ రూరల్, నవంబర్ 22: మండలంలోని పోచంపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థిని అక్షయ ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్14 రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీల్లో పాల్గొని బాలికల విభాగంలో ద్వితీయ బహుమతిని గెలుపొందింది. అలాగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగే పోటీల్లో పాల్గొననున్నది. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థినికి ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చనాప్రియదర్శిని, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, కన్వీనర్ కుమార్, పీఈటీ షాబీర్ పాషా, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

## మానసికంగా దృఢంగా ఉండాలి



పాల్గొన్న విద్యార్థులు

తిమ్మాపూర్, నవంబర్ 22: విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి చెప్పారు. జాతీయ ఫార్మసీ ఉత్సవాల సందర్భంగా 'మానసిక సమస్యలు-నివారణ' అంశంపై జిల్లా ప్రభుత్వ దవాఖాన మానసిక, నరాల నిపుణులు డాక్టర్ వర్ష ఫార్మసీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానసిక సమస్యల నివారణకు ఫార్మసీ విద్యార్థులు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనర్సింహారెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## రసమయికి ఎమ్మార్పీఎస్ మద్దతు

తిమ్మాపూర్, నవంబర్ 22: మానకొండూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌కు టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. బుధవారం తిమ్మాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో వారు సమావేశమై మాట్లాడారు. దళితుల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైతుందన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలు రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సముద్రాల రమేశ్, తాటిపల్లి బాబు, ఎలుకపల్లి కుమార్, కోటపాక సారంగం, శనిగరపు మధు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మద్దతు ప్రకటిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## విశ్వబ్రాహ్మణ సంఘం లింగన్నపేట నూతన కార్యవర్గం



లింగన్నపేట విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం

గంభీరావుపేట, నవంబర్ 22: మండలంలోని లింగన్నపేట విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఇందిరాల ఆంజనేయులు చారి, ఉపాధ్యక్షుడిగా దురుసోజు శ్రీనివాస్‌చారి, కోశాధికారిగా దురుసోజు నరసింహాచారి, ప్రధాన కార్యదర్శిగా గడిల శ్రీనివాస్‌చారి, కార్యదర్శిగా రంజిత్‌కుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ నేతలు ఇందిరాల నరసింహాచారి, దాసోజు వెంకటేశం, గంగాధర్, రమేశ్, రామచంద్రం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ ఎస్సీసెల్ నాయకులు

మానకొండూర్, నవంబర్ 22: ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో దళితబంధు పథకాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఒకేసారి అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై దళితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పారునంది కిషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం కేసీఅర్, ఎమ్మెల్యే రసమయి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పారునంది కిషన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు దళితుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. దళితుల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని చెప్పారు. దళితులంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు దరువు ఎల్లన్న, ఎస్సీసెల్ నాయకులు పురం అనిల్, మల్లగల్ల నగేశ్, పుల్లూరి శ్రీనివాస్, రామంచ ప్రవీణ్, కోంద్ర నిర్మల, రుద్రారపు శ్రీనివాస్, అశోక్, ఆరెపల్లి కిరణ్‌కుమార్, కోంద్ర వెంకటస్వామి, దాసరి రాజ్‌కుమార్, కల్వల రవి, పుల్లూరి రత్నం, జిల్లాల రాజ్‌కుమార్, రేణికుంట శంకర్, ఎల్కపల్లి తిరుపతి, కొయడ రమేశ్, ఆకునూరి రమేశ్, సిరిసిల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి



కందికట్కూర్ గ్రామంలోని పల్లె దవాఖానను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు

ఇల్లంతకుంట, నవంబర్ 22: మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని పల్లె దవాఖానను జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు బుధవారం పరిశీలించారు. దవాఖానలోని రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ శరణ్య, డాక్టర్ కట్ట రమేశ్, పల్లె దవాఖాన డాక్టర్ సుమన్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.